@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || ఆదివారం 18, ఫిబ్రవరి 2024 || పేజీలు: 04



## కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి

- సిట్టింగ్ జడ్జిని ఇవ్వాలని హైకోర్టును కోరినం
- కేంద్రం సీబీఐ విచారణ కోరితే మేమే వద్దన్నాం
- కేంద్రం విచారణ చేస్తే బీఅరెస్, బీజేపీ ఒకటవువతారు
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి17:

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగానికి సంబంధించి అసెంబ్లీలో శ్వేతపత్రం సమర్పించింది. శనివారం ఉదయం సభ ప్రారంభం కాగానే నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. మంత్రి తన ప్రసంగంలో మేడిగడ్డ ప్రాజెక్టుపై ఆందోళనలను ఎత్తిచూపారు. ప్రాజెక్టుల పరిస్థితిని వివరించే సంక్షిప్త వీడియోను అసెంబ్లీలో పంచుకున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో చర్చలు కొనసాగుతున్నాయని, ఎన్‌డీఎస్‌ఏ నివేదికను సభకు సమర్పించారని మంత్రి ఉత్తమ్ ఉద్ఘాటించారు. ప్రాజెక్ట్ అనంతర తనిఖీలు లేకపోవడాన్ని మంత్రి ఉత్తమ్ ఎత్తి చూపారు , కాగ్ నివేదిక ఆధారంగా జవాబుదారీ చర్యలను అమలు చేస్తామని ఉద్ఘాటించారు. అయితే ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ జడ్జిని కాళేశ్వరం విచారణకు ఇవ్వాలని హైకోర్టు ను కోరామని ఆయన వెల్లడించారు. జడ్జి లు తక్కువ ఉన్నారు అని హైకోర్టు నుంచి రిప్లై వచ్చిందని, మళ్ళీ లేఖ రాస్తామని ఆయన పేర్కొన్నారు. మా మ్యానిఫెస్టోలో జ్యూడిషియల్ విచారణ అని స్పష్టం చేసామని, సీబీఐ విచారణ కేంద్రం చేస్తా అంటే మేము వద్దు అన్నామని ఆయన పేర్కొన్నారు. సీబీఐ ఒకటే కాదు వాళ్ళు చేయాలనుకుంటే %జుణ, జుఎజ% ఉందని, వాటితో విచారణ చేస్తే బీఅరెస్, బీజేపీ ఒకటవువతారు అన్న అనుమానం మాకు ఉందన్నారు. కాగ్ నివేదిక మీద కూడా విచారణ జరిపిస్తామని, గతంలో సిట్టింగ్ జడ్జి చేత పలు విచారణలు జరిగాయి, సిట్టింగ్ జడ్జిని ఎపుడు ఇవ్వలేదు అన్న వాదనలు అవాస్తవమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటే కాళేశ్వరం మీద విచారణ జరిపించే వాళ్ళు సిట్టింగ్ జడ్జిని ఇచ్చే వాళ్ళు విచారణకు అని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ నిర్వహించారు.

## మామ, అల్లుడు రాష్ట్రానికి ద్రోహం చేశారు..



- ఖజానాను దోచుకొనేందుకే దుర్మార్గానికి ఒడిగట్టారు
- ఎవరి ఒత్తిడితో సంతకం పెట్టారో హరీశ్‌రావు చెప్పాలి..
- తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- విభజన బిల్లు పెట్టినప్పుడు కేసీఆర్ ఎక్కడ?..
- శ్వేతపత్రంపై చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి 17:

**కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరప్రదాయని కాదు... తెలంగాణ సమాజానికి కళంకంగా మా రిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తుమ్మిడిహెట్టి వద్దే బ్యారేజీ కట్టాలని ఇంజనీర్లు చెప్పినా కేసీఆర్ వినలేదన్నారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టాలన్నది అప్పటి సీఎం పుర్రెలో పుట్టిన బుద్ధేనని చెప్పారు. మామా అల్లుడు కలిసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. దోచుకోవాలని, దాచుకోవాలనే ఆలోచనతోనే ఇంతటి దుర్మార్గానికి ఒడిగట్టారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సిటింగ్ లేదా రిటైర్డ్ జడ్జి విచారణకు వచ్చినప్పుడు ఎవరి ఒత్తిడి మేరకు ఈ పనులు చేశారో హరీశ్‌రావు చెప్పాల్సి ఉంటుందన్నారు. విచారణ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతపత్రంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడారు.**

నిపుణులు ఏదైనా ఆలోచన చెబితే మార్పులు చేర్పులు చెప్పడం వేరని, కానీ, కేసీఆరే కొంతమంది అధికారుల్ని, విశ్రాంత ఇంజనీర్లని కూర్చోబెట్టి 'ఇదీ నా ఆలోచన, ఇలా ముందుకు వెళ్లాలనుకుంటున్నా, దీనిపై మీ అభిప్రాయాన్ని సాంకేతిక నిపుణులుగా పూర్తిగా పరిశీలించి అన్ని పరిగణనలోకి తీసుకుని నివేదిక ఇవ్వాలి' అని రూట్‌మ్యాప్ డిసైడ్ చేశారన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు కలిసి గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజనీర్లతో కమిటీ వేశారని చెప్పారు. కమిటీలో బి.అనంతరాములు, వి.వెంకటరామారావు, ఎస్.చంద్రమౌళి, జి.దామోదర్‌రెడ్డి, ఎం.శ్యాంప్రసాద్ రెడ్డి సభ్యులుగా ఉన్నారని, వారు బ్యారేజీల నిర్మాణంపై 14 పేజీల నివేదిక ఇచ్చారని వెల్లడించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల మీద తుమ్మిడిహెట్టి దగ్గర కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించడానికి అవసరమైన రీడిజైనింగ్‌కు కేసీఆర్ ఆదేశంతో పునాది పడిందన్నారు. నిపుణులు రియల్, ఫిజికల్, టోఫోషీట్స్ సర్వే చేసి నివేదికలో చేర్చారని చెప్పారు. గోదావరి జలాలకు సంబంధించిన చరిత్రను, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను కూడా ఇందులో పొందుపర్చారన్నారు. ప్రాజెక్టుల్లో జరిగిన వ్యవహారాలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి బరువెక్కిన హృదయంతో సభ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. జరిగిన తప్పులకు క్షమాపణలు కోరాల్సిన విపక్ష నేతలు మంత్రి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌నే తప్పుల తడక అంటూ దూషించి తమ తప్పులను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నారని




రేవంత్ మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నష్టం జరిగిందనే తెలంగాణ ప్రజలు నీళ్ల కోసం కొట్లాడారని రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. ఆ నీళ్ల కోసమే ప్రత్యేక రాష్ట్రం కోరారన్నారు. నాడు తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని రేవంత్ స్పష్టం చేశారు. పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామితోపాటు సభలో చాలామంది తెలంగాణ ఎంపీలు పెప్పర్ స్ప్రే దాడికి ఎదురొడ్డి నిలబడి తెలంగాణ బిల్లును కాపాడుకున్నారని చెప్పారు. అదంతా పార్లమెంటు రికార్డుల్లో నమోదై ఉందన్నారు. అసలు బిల్లు పెట్టినపుడు కేసీఆర్ ఎక్కడున్నారని రేవంత్‌రెడ్డి నిలదీశారు.

## శ్వేతపత్రం కాదు.. తప్పుడు పత్రం

- మేడిగడ్డ కూలిపోవాలనే పునరుద్ధరణ పనులు జాప్యం
- కాంగ్రెస్ సర్కారులో కడెం, తాలిపేరు కొట్టుకుపోలేదా?
- కాగ్ నివేదికను కాంగ్రెస్ సీఎంలే కొట్టిపడేశారు కదా..
- మీ ప్రభుత్వాలే ఉన్నా ప్రాణ హితకు అనుమతులు తేలేదే?
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 17:



సాగు నీటి రంగంపై ప్రభుత్వం ప్రవేశపెట్టింది శ్వేతపత్రం (వైట్ పేపర్) కాదని, తప్పుడు పత్రమని (ఫాల్స్ పేపర్) అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అభివర్ణించారు. ఇది ఎన్నికల ప్రచారంలో గోబెల్స్ ప్రచారంలాగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం అన్నారని.. నాలుగు ఎంపీ సీట్ల కోసం భూతద్దం పెట్టి చూపించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తమను ఇరికించబోయి సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారని.. గ్యారెంటీలు అమలు చేయలేక మేడిగడ్డ అంటున్నారని తప్పుబట్టారు. మేడిగడ్డ విషయంలో తప్పు ఎవరు చేసినా తప్పేనని.. త్వరగా విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని కోరారు. బ్యారేజీ కూలిపోవాలనే ఉద్దేశంతోనే మరమ్మతులు ఆలస్యం చేస్తున్నారనే సందేహం కలుగుతోందన్నారు. యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టి.. వర్షా కాలం వచ్చేలోపు పూర్తిచేసి సేఫ్ జోన్‌కు తీసుకెళ్లాలని.. లేదంటే మొత్తం బ్యారేజీనే పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అసెంబ్లీలో నీటి పారుదల శాఖ శ్వేతపత్రంపై చర్చలో భాగంగా శనివారం పలు దఫాలుగా హరీశ్ మాట్లాడారు. ఈ తరహా (మేడిగడ్డ) ఘటన దేశంలో, రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కడెం, మూసీ, సింగూరు, తాలిపేరు, వరంగల్ పాలెం వాగు ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయిన సంగతిని గుర్తుచేశారు. పుట్టంగండిని ఉదయం సీఎం ప్రారంభిస్తే సాయంత్రానికి మొత్తం కొట్టుకుపోయిందని పేర్కొన్నారు. దేవాదుల పైపులు పటాకుల్లా పేలిపోయాయని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పోలవరంలోనూ డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని వివరించారు.



## అన్నారం బ్యారేజీలోనూ భారీ బుంగలు

- మేడిగడ్డ తరహాలో ప్రమాదంలో ఉంది
- వందేళ్లు ఉండే బ్యారేజీలు కమీషన్లకు కక్కుర్తికి మూడేళ్లకే కుంగాయి
- ఎన్‌డీఎస్ఏ, కాగ్ నివేదికల ప్రకారం చర్యలు: ఉత్తమ్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి 17:



"కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఒకే టెక్నాలజీతో నిర్మించారు. ప్రస్తుతం అన్నారం బ్యారేజీలోనూ భారీ బుంగలు పడ్డాయి. నిన్నటి నుంచి బ్యారేజీలో వాటర్ లీక్ అవుతోంది. మేడిగడ్డ తరహాలో అన్నారం బ్యారేజీ కూడా ప్రమాదంలో ఉంది" అని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీలో శనివారం కాళేశ్వరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఉత్తమ్ మాట్లాడారు. "లోపభూయిష్టమైన ప్రణాళిక, డిజైన్లతో బ్యారేజీలు, పంప్‌హౌసలు, సబ్ స్టేషన్లు నిర్మించారు. ఇంజినీర్లు వాళ్లే, చీఫ్ ఇంజినీర్లు వాళ్లే అయిపోయి ఇష్టమొచ్చినట్లు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీలు మూడేళ్లకే కుప్పకూలాయి. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన తర్వాత నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎసఏ) ఇచ్చిన నివేదికలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతోపాటు 2019లో పనులు పూర్తయితే నాలుగేళ్ల పాటు ఇన్‌స్పెక్షన్, మెయింటెనెన్స్ కూడా చేయలేదని చెప్పింది. ఆ నివేదిక ఇచ్చే నాటికి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్.. ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇప్పుడేమో మాకు అప్పజెప్పండి రిపేర్ చేస్తాం! అంటున్నారు. మరో పెద్ద మనిషి ఉచిత సలహాలు ఇస్తున్నారు. నాణ్యత లేకుండా మీరే నిర్మించి... ఇప్పుడు మళ్లీ మీరే అడగడం విడ్డూరంగా ఉంది. శ్రీరాంసాగర్‌కు అనుసంధానంగా శ్రీపాద ఎల్లంపల్లి, లోయర్ మానేరు డ్యామ్, మిడ్ మానేరు ప్రాజెక్టులు ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తయ్యాయి. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా ఇచ్చిన గోదావరి నీళ్లనే గత ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లుగా ప్రచారం చేసుకుంది. చివరకు వర్షపు నీటిని కూడా కాళేశ్వరం ఖాతాలోనే వేసింది" అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, తప్పుడు విధానాల కారణంగా తెలంగాణలో సాగు నీటి వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని, పూడ్చలేనంత నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే..

## మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్


- ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్-ఫిబ్రవరి17:

మేడారంలో భక్తుల కోసం తాత్కాలిక బస్ స్టేషన్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. 55 ఎకరాల్లో బెస్ క్యాంప్‌తో కూడిన బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఒకే సారి 30 వేల మంది క్యూ లైన్లో ఉండేలా బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు అధికారులు. మేడారం వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు.









# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

- మిర్యాలగూడ ఏ.యం.సి డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది.

**శెట్టిపాలెం (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం నందు మిర్యాలగూడ ఏ.యమ్.సి డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్ మరియు గ్రామ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ఆధ్వర్యములో బి.ఆర్.యస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు యన్.బి.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ జన్మదిన సందర్భంగా మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరాన్ని మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంబించారు. రక్త దాన దాతలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి వారు రక్తం సేకరించారు. అనంతరం వారిని అభినందించి శాలువతో సత్కరించి మెమోంటోలు అందించారు. ఆదేవిధముగా బి.ఆర్.యస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేకు కట్ చేసి బి.ఆర్.యస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, శ్రేణులకు కేకు తినిపించి మాజీ ముఖ్యమంత్రివర్యులు కె.సి.ఆర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.సి.ఆర్ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, స్థానిక మాజీ సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ కాట్రగడ్డ రాజగోపాల్ రావు, రేగురి రాము, నక్క నాగరాజు, బంటు రాము, బోయ సైదులు, సందీప్, చిర్ర మల్లేష్, జెర్రిపోతుల గిరిబాబు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ సిఏం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 17:**

మాజీ సీఎం కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తొర్రూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు అధ్యక్షత బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య. తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య నువ్వు పాల్గొని మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని వారి నాయకత్వంలో బంగారు తెలంగాణ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు హనుమా%శీ%డ్ల దేవేందర్ రెడ్డి. మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు నల్ల మాస ప్రమోద్. కుర్ర శ్రీనివాస్, తొర్రూరు పట్టణ వివిధ వార్డు కౌన్సిలర్ లు, అధ్యక్షులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధ్యక్షులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాంపును ప్రారంభించాలని డీఎస్పీను కోరిన ఆర్టీసీ అధికారులు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 17:**

మేడారం మహా జాతర ఏర్పాట్లు మేడారంలో ఘనంగా జరుగు తున్న సందర్భంగా అడవి తల్లులు.వీర వనితలు సమ్మక్క సారాల మ్మలు గద్దెకు వచ్చే సమయం ఆసన్నమైనందున తల్లుల దర్శనార్థం మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం తొర్రూర్ బస్టాండులో బందోబస్తు ఏర్పాటు మేడారం క్యాంప్ ను ప్రారంభించాలని శనివారం ఆర్టీసీ అధికారులు తొర్రూరు పట్టణ డిఎస్పి ను ఆహ్వానించినట్లు తెలిపారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా..

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏదుల ఎంపీటీసీ నరేందర్ ను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శనివారం పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొన్నారు. ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించేందుకు ఆయన ఆస్పత్రి వర్గాలతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని అందుకు సంబంధించిన ఆర్థిక పరమైన ఇబ్బందిలేమున్నా తాను అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం ఆస్పత్రి వెలుపల కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన ఆస్పత్రిలో చికిత్సపరమైన సమస్యలు ఏమున్న తన దృష్టికి తీసుకురావాలని తమ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన ధైర్యాన్నిచ్చారు.



## మిషన్ భాగీరథ వాటర్ పైపును ప్రైవేటు వ్యక్తికి

# అంట గట్టిన అధికారులు





- ఇట్టి పైపుపై ఏఈకి చరవాణిలో వివరణ కోరగా దాటవేసే ధోరణిలోజవాబు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 17:**

పట్టణ కేంద్రం లోని మిషన్ భగీరథ వాటర్ పైపుపై డిఈకి చరవాణిలో వివరణ కోరగా రెండు రోజులు సమయం ఇవ్వండి అట్టి పైపును స్వాధీనం చేసుకుని అతనిపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెండు రోజులు సమయం కోరిన డిఈ వారం రోజులు గడిచినప్పటికీ ఆపైపును ఇంతవరకు స్వాధీనం చేసుకోలేకపోవడంలో మర్మం ఏమిటో? మిషన్ భగీరథ ఏఈ మరియు డీఈపై తక్షణమే చర్య తీసుకోవాలని పలువురు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక పాలకేంద్రం సమీపంలో గల వైన్స్ ముందు సైడ్ డ్రైనేజీ మురికి నీరు పోయేందుకు మిషన్ భగీరథకు సంబంధించిన వాటర్ పైపును ఉపయోగించడం జరిగింది. ఇట్టి పైపును ఓ ప్రైవేటు వ్యక్తి తన ఇంటిలో ఏర్పాటు చేసిన వైన్స్ ముందు మందు వినియోగదారులు రాకపోకల కోసం జెసిబి తో వాటర్ పైపును మురికి కాలువలో ఏర్పాటు చేస్తుండగా స్థానిక పత్రిక రిపోర్టర్స్ ఆవ్యక్తిని వివరణ కోరగా మిషన్ భగీరథ ఏఈ నాకు దగ్గరి స్నేహితుడు నేను అడగగానే వాటర్ పైప్ ఇచ్చాడని మీకు కూడా కావాలంటే ఇలాంటి పైపులను నేను అడిగి ఇస్తాను మరియు నాయొక్క వెహికల్ లో తమరికి కావలసిన పైపుల్ని వేసి పంపిస్తానని అనడం జరిగింది. మిషన్ భాగీరథ ఏఈ వాటర్ పైపులను తన దగ్గరి బంధువులకు మరియు స్నేహితులకు ఇష్టానుసారంగా పైపులను ఇస్తూ పబ్బం గడుపుకోవడం జరుగుతుందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.

**మిషన్ భాగీరథ ఏఈకి వివరణ కోరగా.. :** మిషన్ భగీరథ పైపు తీసుకెళ్లిన వ్యక్తి నాకు తెలియదని అతనిపై తక్షణమే చర్య తీసుకోవడం జరుగుతుందని తీసుకెళ్లిన వాటర్ పైప్ ని వెంటనే స్వాధీనంచేసుకుంటామని చెప్పడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకు కూడా వైన్ షాప్ ముందు మురికి నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ ను ఏఈ స్వాధీనం చేసుకోకపోవడంలో మర్మం ఏమిటో అని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.

**మిషన్ భగీరథ డిఈకి వివరణ కోరగా.. :** మిషన్ భగీరథకు సంబంధించిన వాటర్ పైపును ఓ ప్రైవేటు వ్యక్తి ఎలాంటి పర్మిషన్ లేకుండా తన ఇంటి ముందు మురికి నీరు పోయేందుకు మిషన్ భగీరథ వాటర్ పైపును ఉపయోగిస్తున్నాడని మిషన్ భగీరథ డిఈకి చరవాణి ద్వారా వివరణ కోరగా మూడు రోజులు సమయం ఇవ్వండి తర్వాత అట్టి పైపును తొలగిస్తామని అతనిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగిందని అట్టి విషయం మాకు చెప్పి గత వారం రోజులు అయితున్నప్పటికీ ఆవ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పైపును కూడా స్వాధీనం చేసుకోకుండా ఏఈ, డిఈ నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వ్యక్తికి అంట కట్టడం ఎంతవరకు సమంజసం అంటూ ఇలా నిర్లక్ష్యం వహించిన ఏఈ,ఈడిలపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని అట్టి మిషన్ భగీరథ పైపును స్వాధీనం చేసుకోవాలని కాలనీవాసులు పలువురు ఉన్నతాధికారులను కోరుచున్నారు.

## హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

# ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఖమ్మం వాసులు





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 17:**

ఝాన్సీ రాజేందర్ రెడ్డి సొంత గ్రామం ఖమ్మం జిల్లా ఎర్రిపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శీలం రామ్మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్మారక మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలను,గ్రంథాలయంలో నిర్మించగా అందులో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా వారు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మెమొంటోను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేరు మీద మెరిట్ స్కాలర్షిప్ ని ప్రారంభించి పిల్లలకు చదువుపై ఆసక్తిని పెంచుతూ అన్ని రంగాల్లో విజయాలు సాధించేలా ఉండాలని శనివారం వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఝాన్సీ రాజేందర్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ..మీరు చేసిన సేవలే ఈరోజు మా జీవితాన్ని మార్చాయని అన్నారు. అంతేకాకుండా మా జీవితంలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తామని ఏనాడు అనుకోలేదని భావోద్వేగానికి గురయ్యారు. మీరు రాజకీయాల్లో దినదినాభివృద్ధి చెందుతూ మాలాంటి యువతకు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై

# ఇంటింటికి ప్రచారం

**వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 17:**

వేములపల్లి మండలం అన్నపురెడ్డి గూడెం లో బీ.జే.పీ ఆధ్వర్యంలో గావు చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ పెదమాం భరత్ రావడం జరిగింది. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ గత పది సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కర పత్రాలు క్యాలెండర్లను పంచడం జరిగింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను, గ్రామ వైద్యాధికారిని పంచాయతీ కార్యదర్శిని కలిసి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేలా చూడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానిక బీ.జే.పీ నాయకులతో మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యల పై పోరాటం చేయాలని మరియు పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని వివరించాలని, అర్హత కలిగిన పేదవారందిరిని పథకాలు చేరువయ్యేలా కృషి చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చల్లమల్ల సీతారాం రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జవ్వాజీ సత్యనారాయణ, గ్రామ బూత్ అధ్యక్షులు గుండెబోయిన శివ, యువ నాయకులు నరేష్, గంగరాజు, చరణ్, సతీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు సర్వం సిద్ధం: సీతక్క





**ములుగు (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 17:**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఆర్టీసి సర్వం సిద్ధమైందని రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శనివారం మేడారం జాతర కోసం ప్రత్యేకంగా అరవై ఎకరాల స్థల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన బస్ స్టాండు ప్రాంగణాన్ని మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%శా% మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేకంగా ఆరువేల బస్ లను నడపడానికి సిద్దంగా ఉందని, మహాలక్ష్మి పథకం ద్వారా జాతరకు మహిళా భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, మహిళలు ఆర్టీసి ఉచిత ప్రయాణం కల్పించిందని అన్నారు. పైసా ఖర్చు లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారం అని అన్నారు. గతంలో వేలాది మంది భక్తులు కాలినడకన వచ్చి తల్లులకు మొక్కులు చెల్లించుకునే వారన్నారు. కానీ నేడు సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం ఏర్పాటు చేసారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు ఓపికతో బస్సులు నడపాలని, భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని మంత్రి సీతక్క కోరారు. ఆర్టీసి ఉద్యోగులు ఆడుతూ పాడుతూ పనిచేసి ప్రయాణం చేసే భక్తులు సంతోషంగా వచ్చి వెళ్లేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత జాతరతో పోలిస్తే ఈ సారి జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అరవై ఎకరాల స్థల విస్తీర్ణంలో సువిశ్శాల బస్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ 18తేదీ నుంచి 25వ తేదీ వరకు భక్తులకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది

- ప్రిన్సిపాల్ నైనీ శాంతితో కలిసి ఒలింపిక్ టార్చ్ క్రిడా జ్యోతిని వెలిగింస్తున్న క్రీడాకారిణి కొరడా మృదుల..

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

విద్య తోపాటు క్రీడల ఆడటం వాళ్ళ ఆరోగ్యకరమైన శరీరం, మనస్సును అభివృద్ధి చేయడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని, ఆసియా అథ్లెటిక్ క్రీడలలో భారత దేశానికి సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారిణి కొరడా మృదుల అన్నారు. బోయినపల్లి లోని లిటిల్ ఐంస్టిన్ ప్లే స్కూల్ స్పోర్ట్స్ డే వేడుకలు శనివారం స్పెన్సర్ గ్రౌండ్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆసియా అథ్లెటిక్ క్రీడలలో సిల్వర్ మెడల్ సాధించిన అథ్లెటిక్ క్రీడాకారిణి కొరడా మృదుల ముఖ్య అతిధిగా పాల్గొని, పాటశాల ప్రిన్సిపాల్ నైనీ శాంతితో కలిసి ఒలింపిక్ టార్చ్ క్రిడా జ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ డే క్రీడలను పారంభించారు. ఈ సందర్భాంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలో క్రీడలలో పాల్గొనడం చాలా ముఖ్యం అన్నారు. క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తు విద్యార్థులు మానసిక స్థితిని పెంచుతుందాని అన్నారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పదవి

# దళిత జర్నలిస్ట్‌లకే కల్పించాలి

- గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్,
- గౌరవ అధ్యక్షులుగా బాబురావు ఎన్నిక..
- దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** ప్రెస్ అకాడమీ చైర్మన్ దళిత జర్నలిస్ట్ లకే ఈసారి అవకాశం కల్పించాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. సికింద్రాబాద్ మెట్టుగూడలో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశనికి కాశపోగు జాన్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... దళిత జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికై ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని, ఆయన దళిత జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా దోమ్మాటి శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు లను రాష్ట్ర అధ్యక్షులు కశపోగు జాన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్, బండారు రాజు, రాష్ట్ర నాయకుడు పెద్దిగారి స్వామి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు మూర్తి, శ్రీశైలం, ఆనంద్, రాయుడు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గ అభివృద్ధికి భట్టి విక్రమార్క తొలి అడుగు

- అంతర్గత రహదారుల నిర్మాణానికి 334 కోట్లు మంజూరు
- త్వరలోనే రూ 100 కోట్లతో మధిరలో ఇంటిగ్రేటెడ్ గురుకుల కళాశాల నిర్మాణానికి భూమి పూజ
- మధిర పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు?
- రాష్ట్రంలోనే మోడల్ నియోజక వర్గంగా అభివృద్ధికి ప్రణాళికలు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ -,మధిర ఫిబ్రవరి 17:



మధిర నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో అగ్రభాగాల నిలిపేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేని పరిస్థితుల నుండి 2009లో నియోజకవర్గాల పునర్విభజన తో మధిర శాసనసభ్యునిగా పోటీ చేసి విజయం సాధించిన తర్వాత మారుమూల ప్రాంతంగా ఉన్న మధిరకు సుమారు రూ.1800 కోట్లతో అభివృద్ధికి బాటలు వేసిన ఘనత భట్టి విక్రమార్కదే అనడంలో సందేహం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంగా అభివృద్ధికి ఆమడ దూరంలో నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గానికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని అది కేవలం భట్టి విక్రమార్కతోనే సాధ్యం అన్న విశ్వాసాన్ని నమ్మకాన్ని ఆయనపై ఉంచి గెలుపుకు కృషి చేసిన ప్రజల కు ఇచ్చిన మాట మేరకు తొలివిడతగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోపే 334 కోట్ల రూపాయలను గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేటాయించడం మధిర అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం.రాష్ట్ర ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఆర్థిక శాఖ మంత్రిగా కీలక భూమిక పోషిస్తున్న ఆయన రాష్ట్ర సమగ్ర అభివృద్ధి తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో భాగంగా నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులు రహదారుల విస్తరణాలు విద్య ఉద్యోగ ఉపాధి రంగాల పై ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. గడిచిన 15 ఏళ్లుగా శాసనసభ్యునిగా కొనసాగుతున్న ఆయన రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై సమగ్రమైన ఆలోచనల మేరకు అన్ని రంగాల్లో అన్ని నియోజకవర్గాలకు సముచిత అభివృద్ధికి నిధుల మంజూరు కు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ప్రతి నియోజకవర్గంలో 100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ గురుకుల కళాశాల ఏర్పాటుకు అడుగులు వేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో మధిర నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ కళాశాల ఏర్పాటుకు త్వరలోనే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క భూమి పూజ చేయనున్నట్లు సమాచారం.

**మధిర పట్టణంపై ప్రత్యేక దృష్టి..**

మున్సిపాలిటీ గా ఉన్న నియోజకవర్గ కేంద్రంలో తన మార్కు అభివృద్ధికి శ్రీకారం చుట్టేందుకు భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. అంతర్గత రహదారుల విస్తరణతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కాశీ పవిత్రత కలిగిన మహిమాన్విత మహా మృత్యుంజయ స్వామి ఆలయ అభివృద్ధి వైరా నది పై మధిర మడుపల్లిని అనుసంధానిస్తూ బ్రిడ్జి నిర్మాణానికి కూడా త్వరలోనే భూమి పూజ చేయనున్నట్లు సమాచారం. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గ నియోజకవర్గం గా అభివృద్ధి చేసేందుకు లక్ష్యాన్ని ఎంచుకున్న భట్టి విక్రమార్క ఆ దిశగా ప్రతి మండల కేంద్రాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలతో కృషి చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే మండలాల వారిగా గ్రామాల వారీగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై నివేదికలను తెప్పించుకున్న ఆయన ఆ దిశగా అవసరమైన చర్యలకు నిధుల కేటాయింపుతో అడుగులు వేసేందుకు సిద్ధమయ్యారు.

**ఇందిరా డైరీతో మహిళా సాధికారత..**

దివంగత సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనల ఆశయాలలో ఒకటిగా ఉన్న మహిళ సాధికారత పై తొలి నుండి దృష్టి సారించిన భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో ఇందిరమ్మ డైరీ నీ ఏర్పాటు చేయడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కు 2012-13 లోనే బీజం వేశారు. అనివార్య కారణాలు మారిన రాజకీయ భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో మరుగున పడిన ఇందిరమ్మ డైరీ తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే జీవం పోసుకుంది. త్వరలోనే ఈ ప్రాజెక్టు పూర్తి చేసే దిశగా ప్రత్యేక అధికార యంత్రాంగంకు బాధ్యతలను అప్పగించిన సంగతి తెలిసిందే.



# తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్

- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:

తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణ కారణజన్ముడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రామంతపూర్ డివిజన్ పరిధిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు స్వీట్స్ పెన్నులు పెన్సిళ్లు నోట్ బుక్స్ అదేవిధంగా అనాధ ఆశ్రమంలో మరియు వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఉద్యమ కెరటం కెసిఆర్ సచ్చుడా తెలంగాణ వచ్చుడా అనే నినాదంతో యావత్ తెలంగాణ ప్రజలందరినీ తెలంగాణ ఉద్యమం వైపు నడిపించిన ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి పదంలో నడిపించి తెలంగాణ సబ్బండ వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి కెసిఆర్ అని ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కొనియాడారు అదేవిధంగా కెసిఆర్ 70 పుట్టినరోజు పురస్కరించుకొని స్థానిక ఆలయాలలో ప్రత్యేక పూజలు అర్చనలు చేసి కేకు కట్ చేశారు కెసిఆర్ వంద సంవత్సరాల పాటు చల్లంగా ఉండాలని మరోసారి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజల బతుకులు మార్చాలని సబ్బండ వర్గాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లాలని కెసిఆర్ 70వ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు అంతేకాకుండా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు అన్ని డివిజన్ పరిధిలో కెసిఆర్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తెలంగాణ ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూములను కాపాడండి

- పాల డైరీకి వ్యతిరేకం కాదు
- పేద రైతు గిరిజనలకు నష్టం జరగకూడదు
- బోనకల్లు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 17:



బోనకల్ గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కాపాడాలని మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ బోనకల్ తాసిల్దార్ పొన్నం చందర్ ను కోరారు.శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు వేదికలో జరిగిన సభలో మాజీ జడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ... గతంలో గిరిజనులకు ప్రభుత్వం సాగు చేసుకునేందుకు బోనకల్ నుండి ఆలపాడు వెళ్లే రోడ్డులో కొంతమంది గిరిజనులకు సాగు భూమిని ఇచ్చి పట్టాలు కూడా ఇచ్చిందని కానీ అది సౌడు భూమి కావడంతో పంట సరిగా పండక కొంతమంది ఖాళీగా ఉంచారని, అదే తరుణంలో తెలంగాణ ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ హయాంలో మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క ఉన్నప్పుడు ఆ భూముల్లో పాల డైరీ తెస్తానంటూ కొంతమంది భూములను తీసుకొని అక్కడ శంకుస్థాపన చేయటం జరిగిందని అన్నారు. అప్పుడు ఆ క్రమంలో ఎవరికైతే భూమి నష్టం జరుగుతుందో ఆ భూమికి బదులు మరొక చాట భూమి కల్పించి పాల డైరీలో ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు బానోతు కొండ తెలిపారు. ఆ తర్వాత క్రమంలో తెలంగాణ వచ్చిన తర్వాత అక్కడ పాల డైరీ రాలేదని, తదుపరి కొంతమంది గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నారని కొండ పేర్కొన్నారు. కానీ మరలా ఇప్పుడు భట్టి విక్రమార్క పాల డైరీ కోసం పరిశీలిస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా తెలిసిందని, మేము పాల డైరీ కి వ్యతిరేకం కాదని కానీ భూమి కోల్పోతున్న గిరిజన రైతులకు మరొకచోట భూమి ఇచ్చి పాల డైరీలో ఉద్యోగం కల్పించి బట్టి విక్రమార్క ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, దానికి అధికారులు కూడా సహకరించాలని తాసిల్దార్ చందర్ ను మాజీ జడ్పిటిసి బానోతు కొండ కోరారు. రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన రైతులు భూమిని నమ్ముకుని బతుకుతున్నారని వారికి నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు అధికారులతో పై కూడా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ చందర్, ఆర్ ఐ గుగులోతు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, గిరిజన నేతలు గుగులోతు పంతు నాయక్, గుగులోతు నాగేశ్వరరావు, బానోత్ శ్రీనివాసరావు, గుగులోతు స్వామి, గుగులోతు నరేష్, భూక్యా విచ్చేశ్వరరావు నాయక్, భూక్య సైదా, బానోతు మురళి , గుగులోతు శ్రీను తదితరులు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అసెంబ్లీలో కులగణన ఆమోదం పట్ల బిసి సంక్షేమ సంఘం హర్షం

- బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 17:

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బి.సి లకు ఇచ్చిన మాట ప్రకారం బి.సి కులాల లెక్కలు తీయడానికి నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కులగణన పై కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానాన్ని ఆమోదింప చేయడం పట్ల బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తు స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బి.సి కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి.సి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల గణనను చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్నామని ఈ తీర్మానం బి.సి కులాల భరోసాకు ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి కి ధన్యవాదాలు. ఈ కుల గణన ద్వారానైన మా వాటా మాకు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగనన పై తీర్మానం చేసినందుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి, సి.యమ్, డిప్యూటీ సి.యమ్ లు రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కకి బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో, డొనేటి శేఖర్ ముదిరాజ్ యమ్. శ్రీకాంత్, దిలీప్, శ్రీరామ్, శివ, వెంకటేష్, రాంబాబు యాదవ్, వంశీ, లోకేష్, విష్ణు, గిరి, కార్తీక్, శ్రవణ్, మహేష్, శ్రీనివాస్, గణేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అన్యువల్ డే

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) బామిని రఘుపతి

సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల రెసిడెన్షియల్ బాల బాలికల స్కూల్ సంగారెడ్డి కొత్తలాపూర్ గ్రామం నందు 2024 టెన్త్ క్లాస్కుసంబంధించిన విద్యార్థులు నిర్వహించుకున్నటువంటి అన్యువల్ డే సందర్భంగా ముఖ్య అతిథులుగా మూడు జిల్లాల అధికారి(బి ప్రభాకర్ సార్)( సంగమేశ్వర్ సార్)( పటాన్చెరువు పద్మశాలి వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యనాయకులు (సీతా వైద్యం కిషోర్ నేత గారు)(రుమాండ్ల రాజు)(కొత్లాపూర్ స్థానిక స్కూల్ ప్రిన్సిపల్ కిషన్ రావు సార్ )(ఏటీపీ జి మహేశ్వరి) (అపర్ణ) (విజయలక్ష్మి) (సత్యవాణి) (హిమబిందు) (రమాదేవి) (ఓమహేశ్వరి) (శ్వేత) (అనసూయ) (జ్యోతి) (మమత)( లక్ష్మితిరుపతమ్మ) (రేఖ) (గాయత్రి) (మౌనిక) (సౌజన్య)( నర్సస్వరూపరాణి) (పిటిరేణుక) (సుమ) (రోజమ్మ) (గంగమ్మ)ఇట్టి కార్యక్రమంలో ఆర్ సి ఓ ప్రభాకర్ సార్ గారు సీతా వైద్యం కిషోర్ గారు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రిన్సిపాల్ గారికి టీచర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు విద్యార్థులు రాబోయే రోజుల్లో మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ నుంచి బాగా చదివి టెన్ బై టెన్ మార్కులు తెచ్చుకుంటూ ఉన్నత చదువులలోఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్స్ లాయర్స్ ఇంజనీరింగ్ ఇలాంటి ఎన్నో ఉన్నత చదువుల్లో ముందుకు సాగాలని విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి ప్రముఖ వ్యాపారవేత్త సీతా వైద్యం కిషోర్ నేత గారికి టీచర్స్ ప్రిన్సిపాల్ ఆర్ సి ఓ ప్రభాకర్ సార్ గారు శాలువామెమోట్ తో సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కంటోన్మెంట్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## వివిధ వార్డులలో సేవా కార్యక్రమాలు చేసిన బిఆర్ఎస్ నేతలు





ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 6వ వార్డులో బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో, 2వ వార్డులో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, 4, 5వ వార్డులలో మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా, పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసి, అనాధ ఆశ్రమంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా పండ్లు పంపిణీ చేసి, వారి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గజ్జల నాగేష్, పాండు యాదవ్ టి.ఎన్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ... ఎన్నో దశాబ్దాల కలను సహకారం చేసి, పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథన్, మల్లేష్, కృష్ణ, ప్రవీణ్ యాదవ్, గోపికృష్ణ, ప్రకాష్, చరణ్, మహేష్, దేవులపల్లి శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, నరసింహ, ప్రకాష్, పొన్నాల బాబు, అజ్జు, ఆస్మన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సై మధుబాబును మర్యాదగాపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,ఫిబ్రవరి 17:

బోనకల్ మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్ఐ మధుబాబును శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో మండల అభివృద్ధి కొరకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఎస్ఐ ని కలిసిన వారిలో తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి మరీదు బరకయ్య జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, జిల్లా కార్యనిర్వహ కార్యదర్శి సాదినేని హనుమంతరావు, మండల నాయకులు,తూము పురుషోత్తం ,పారా వెంకటేశ్వరరావు ,రావూరి మంగయ్య, తదితరులు ఉన్నారు.







# పాఠశాల పండుగ కార్యక్రమం

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా మండలం రైకోడ్. గ్రామం నాగన్ పల్లి రీపోటర్ పి. మధుకర్ రెడ్డి ఎంపీపీ ఎస్ నాగన్‌పల్లి లో ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం పాఠశాలలో నిర్వహిస్తారు ,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులకు పిల్లలకు పాఠశాల పట్ల ఒక బాధ్యత కలిగేటట్టుగా వాళ్ళు పాఠశాలలో ఒక భాగం అనే భావన కలిగించడానికి, ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ విజయలక్ష్మి గారు ప్రగతి నర్సింగ్ హోమ్ జహీరాబాద్ రావడం జరిగింది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం గారు రజిని మేడం గారు రావడం జరిగింది. డాక్టర్ విజయలక్ష్మి గారు పిల్లల ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ,ఏ సందర్భంలోనైనా సరే చదువుని కొనసాగించేటట్టుగా మన ఇంట్లో ఆ వాతావరణం కలిగించుకోవాలి ఒక నమ్మకంతో జీవితం గడపాలి అంటే కచ్చితంగా మనకు చదువు అనేది తోడ్పడుతుంది అనే విషయం చెప్పడం జరిగింది. రాయికోడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రజిని మేడం గారు పిల్లల అలవాట్ల పట్ల జాగ్రత్త వహించాల్సిందిగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి పిల్లల మానసిక స్థితిని ఎలా అర్థం చేసుకోవాలి వాళ్ళ వయసుకు తగ్గట్టు వాళ్ళ ప్రవర్తన ఆలోచన తీరుకు ఉండేటట్టుగా మనం పెంచాలి అనే విషయాన్ని చెప్పడం జరిగింది. అబ్బాయిలని అమ్మాయిలని వేరు వేరు అనే భావనతో కాకుండా సమానమనే భావనతో పెంచాలి.. అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యూసఫ్ సార్ శివకుమార్ అంగన్వాడీ టీచర్ లక్ష్మి విద్య వాలంటీర్ లక్ష్మి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఘనంగా కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు

- ఖార్డు సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ..

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:





తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు వేడుకలను, ఎమ్మె ల్యే మాధవరం కృష్ణారావు ఆదేశల మేరకు, 119వ డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళలతో కలిసి తో కేక్ కట్ చేశారు. కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఖార్డు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుమన్, లక్ష్మణ్, మీరయ్య ద్వారా డివిజన్ లోని మహిళలు, మూడు నెలలు పాటు కుట్టు మిషన్ ట్రైనింగ్ తీసుకొని పూర్తి చేసిన వారికి, జీవనోపాధి పొందాలని సంస్థ ద్వారా 230 మందికి సర్టిఫికెట్స్, కుట్టు మిషన్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రే జంగయ్య, ఏనుగుల తిరుపతి, సయ్యద్ ఇజాజ్ బాయ్, ఇర్ఫాన్ భాయ్, మేకల హరినాథ్, మన్నే ఉదయ్ యాదవ్, గడ్డం నర్సింగరావు, మైపాల్ రెడ్డి, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, కుమార్, వాసు యాదవ్, అశోక్, పోచయ్య, రాజు గౌడ్, పిట్ల రాజన్న, కృష్ణారెడ్డి, ఖదీర్ బాయ్, జెకె, మిరాజ్, లలిత, స్వరూప, ఉదయ రాణి, రోజా, దుర్గా, పద్మలత, సుప్రియ, సునంద, దేవి, కవిత, సీనియర్ మహిళ మహిళా నాయకురాలు, సంఖ్యలో పాల్గొన్నారు.



ఫోకస్ న్యూస్

ఆదివారం 18, ఫిబ్రవరి 2024

# 19 ఏళ్లకే దంగల్ నటి కన్నుమూత





**సినీ పరిశ్రమలో తీవ్ర** విషాదం నెలకొంది. అమీర్ ఖాన్ హిట్ సినిమా 'దంగల్'లో చిన్నారి బబితా ఫోగట్ పాత్ర పోషించిన బాల నటి సుహానీ భట్నాగర్ తాజాగా కన్ను మూశారు. ఈ వార్త సినీ పరిశ్రమలోని అందరినీ కలచివేసింది. సుహాని కేవలం 19 ఏళ్లకే ఈ ప్రపంచానికి వీడ్కోలు పలికింది. సుహాని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, ఆ అనారోగ్యం కారణంగా సుహాని శనివారం మరణించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. దంగల్ సినిమాలో బబితా ఫోగట్ పాత్రతో సుహానీ భట్నాగర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ పరిస్థితుల్లో సుహాని మృతి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. 19 ఏళ్లకే సుహాని కన్నుమూసిందంటే అభిమానులు నమ్మలేకపోతున్నారు. ఇక అందుతున్న సమాచారం మేరకు సుహాని మరణానికి కారణం ఆమె శరీరం మొత్తం నీరు పట్టడం అని అంటున్నారు. కొంత కాలం క్రితం సుహానీకి యాక్సిడెంట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆమె కాలు ఫ్రాక్చర్ అయింది. అదే సమయంలో, చికిత్స కోసం తీసుకున్న మందులకి సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయని తెలుస్తోంది. వాటి కారణంగా ఆమె శరీరంలో నీరు పేరుకుపోవడం మొదలైంది. ఇక ఆ కారణంగా ఆమె చాలా కాలం నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అలా చికిత్స పొందుతూ ఆమె ఈరోజు మరణించింది. ఇక ఈ రోజు సుహాని అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం. సుహాని చిన్న వయసులోనే పెద్ద పేరు సంపాదించింది. అమీర్ ఖాన్ బ్లాక్ బస్టర్ చిత్రం 'దంగల్' (2016)లో బబితా ఫోగట్ పాత్రను పోషించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సినిమాలో ఆమె నటనకు ప్రశంసలు అందాయి. ఇదే కాక ఆమె అనేక టెలివిజన్ వాణిజ్య ప్రకటనలలో కూడా కనిపించింది. అయితే 'దంగల్' తర్వాత చాలా సినిమాల నుంచి ఆఫర్లు వచ్చినా నటనకు విరామం ఇవ్వాలని సుహాని నిర్ణయించుకుంది. ఆమె చదువుపై దృష్టి పెట్టాలనుకుంది. చాలా ఇంటర్వ్యూలలో, సుహాని తన చదువు పూర్తి చేసిన తర్వాత, తాను తిరిగి సినిమా పరిశ్రమకు రావాలని అనుకున్నట్లు చెప్పింది. కానీ అది తీరని కోరికగానే మిగిలిపోయింది.

## క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్న అల్లరోడు



క్లాసిక్ టైటిల్ వైపు కన్నేయాలంటేనే చాలా మంది హీరోలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తుంటారు. కానీ అల్లరి నరేష్ మాత్రం.. అది నాదే.. నాకోసమే అప్పుడు ఆ టైటిల్ పెట్టారేమో అన్నట్లు వాడేస్తుంటారు. తాజాగా మరో క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్నారు అల్లరోడు. అన్నట్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. కామెడీ వైపు అడుగేస్తున్నారీయన. మరి నరేష్‌లో ఈ మార్పుకు కారణమేంటి..? అల్లరి నరేష్‌ను ఇలా చూడ్డం కంటే.. కామెడీ రోల్స్‌లో చూడ్డానికే ఎక్కువగా ఇష్టపడుతుంటారు ఆడియన్స్. ఆయన సీరియస్ రోల్స్ కూడా ఇరగదీస్తారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఆల్రెడీ ప్రూవ్ చేసుకున్నారు కూడా.కానీ నరేష్‌లో ఉండే నవ్వుల్ని మాత్రం మిస్ అవ్వకూడదనుకుంటున్నారు ప్రేక్షకులు. అందుకే కొన్నాళ్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. మళ్లీ కామెడీ వైపు అడుగులేస్తున్నారు.. పాత నరేష్‌ను బయటికి తెస్తున్నారు.రెండేళ్ల కింద నాందీతో సీరియస్ టర్న్ తీసుకున్న నరేష్.. తర్వాత మారేడుమిల్లి నియోజకవర్గం, ఉగ్రం లతో వచ్చారు. ఈ మధ్యే నా సామిరంగాలోనూ నవ్విస్తూనే.. ఏడిపించారు నరేష్. ప్రస్తుతం సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు దర్శకత్వంలో బచ్చల మల్లిలో సీరియస్ రోల్ చేస్తున్నారు.తాజాగా అంకం మల్లి దర్శకత్వంలో ఆ ఒక్కటి అడక్కు చేస్తున్నారు నరేష్. దీని టీజర్ విడుదలైందిప్పుడు.పెళ్లి కాన్సెప్ట్‌తో ఆ ఒక్కటి అడక్కు వస్తుంది. టీజర్‌తోనే లో ఎంటర్‌టైన్మెంట్‌కు ధోకా ఉండదని అర్థమవుతుంది.గతంలోనూ పాత టైటిల్స్ బాగా వాడుకున్నారు నరేష్. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. బంగారు బుల్లోడు, యముడికి మొగుడు, అహ నా పెళ్లంట లాంటి క్లాసిక్ టైటిల్స్‌తో లు చేసారు నరేష్. ఇప్పుడు వాళ్ల నాన్నగారి ఆ ఒక్కటి అడక్కు టైటిల్ వాడుకుంటున్నారు. మరి ఇదెలా ఉండబోతుందో చూడాలి.

# నీవు లేవంటే నమ్మలేకపోతున్న



**ఒకప్పుడు క్రేజీ హీరోయిన్‌గా** రాణించింది ఛార్మి. 2001లో వచ్చిన నీతోడు కావాలితో ఛార్మి హీరోయిన్‌గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆ తర్వాత వరుసగా లు చేసినా అంతగా గుర్తింపు రాలేదు. 2004లో వచ్చిన శ్రీ ఆంజనేయం తో ఈ చిన్నది క్రేజ్ సొంతం చేసుకుంది. పేరుకు భక్తి చిత్రమే అయినా.. ఈ లో ఛార్మి అందాలతో రెచ్చిపోయింది. గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. చాలా ల్లో నటించా ఛార్మికి సాలిడ్ హిట్ మాత్రం పడలేదు. 2005లో జ్యోతిలక్ష్మీ అనే లో నటించింది. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ లో వేశ్య పాత్రలో నటించింది ఛార్మి. ఇక ఇప్పుడు ఈ చిన్నది నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. పూరిజగన్నాథ్ తో కలిసి ఆమె కొన్ని లను నిర్మించింది.ప్రస్తుతం పూరిజగన్నాథ్ దర్శకత్వంలో డబుల్ ఇస్మార్ట్ శంకర్ ను నిర్మిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఛార్మి ఓ ఎమోషనల్ పోస్ట్ ను షేర్ చేసింది. ప్రముఖ ఫోటోగ్రాఫర్ సెంథిల్ సతీమణి రూహి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె నిన్న మధ్యాహ్నం కన్నుమూశారు. సెంథిల్ సతీమణి మరణ వార్త విని సినీ లోకం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.చాలా మంది సినీ సెలబ్రెటీలు ఆమె మృతికి సంతాపం తెలిపారు. చాలా మంది సెలబ్రెటీలకు రూహి యోగా నేర్పించారు. దాంతో ఆమెకు ఇండస్ట్రీలో చాలా మంది స్నేహితులయ్యారు. వారిలో ఛార్మి ఒకరు. ఇక ఇప్పుడు రూహి మరణ వార్త విని ఛార్మి ఎమోషనల్ అయ్యారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను షేర్ చేశారు." నీ గురించి ఇలా నేను పోస్ట్ చేస్తానని ఎప్పుడూ అనుకోలేదు.. మై డియర్ రూహి.. నేను ఇప్పటికీ షాక్ లోనే ఉన్నాను.. నాకు మాటలు కూడా రావడం లేదు.. నీ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు కావాలని కోరుకుంటున్నాను.. మనం చివరగా కూడా ఎంతో సరదాగా, నవ్వుతూ ఎన్నో కబుర్లు చెప్పుకున్నాం.. మనది 18 ఏళ్ల బంధం.. ఇక నిన్ను ఎప్పటికీ మిస్ అవుతాను.. నీ ఆత్మకు శాంతి కలగాలి" అంటూ ఎమోషనల్ అయ్యారు ఛార్మి.

# చై, పల్లవి.. కెమిస్ట్రీ సూపర్ అంటున్న ఫ్యాన్స్...



**అసలే వేలెంటైన్స్ డే...** సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటి వారందరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది. తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది. నెట్టింట్లోనూ బోలెడన్ని రీల్స్ కనిపించాయి. అసలే వేలెంటైన్స్ డే... సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటివారం దరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది.తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది. నెట్టింట్లోనూ బోలెడన్ని రీల్స్ కనిపించాయి. వాటన్నిటినీ చూసి ఫిదా అయిన చై, సాయిపల్లవి తమ ఓన్ రీల్‌ని వేలెంటైన్స్ డే రోజు పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో నాగచైతన్య , ఫారిన్ కంట్రీలో సాయిపల్లవి... ఉన్న చోట ఉంటూనే చేసిన ఈ రీల్ ఇప్పుడు యూత్‌ని ఫిదా చేస్తోంది.తండేల్ అనౌన్స్ మెంట్ వచ్చినప్పటి నుంచే చై, సాయిపల్లవి జోడీ మీద, వాళ్ల ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ మీద ఫుల్ హోప్స్ పెట్టుకున్నారు జనాలు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో జరిగే ప్రేమకథతో తండేల్ తెరకెక్కుతోంది. ఆల్రెడీ ఈ ఇద్దరూ కలిసి చేసిన లవ్‌స్టోరీని గుర్తుచేసుకుంటున్నారు ఫ్యాన్స్.నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చేసిన లవ్‌స్టోరీని మరిపించేలా తండేల్ ఉంటుందన్నది మొదటి నుంచీ వినిపిస్తున్న మాట. దానికి తోడు వీరిద్దరికీ మధ్య సమ్ థింగ్ సమ్‌థింగ్ నడుస్తోందంటూ చెవులు కొరుక్కునేవాళ్లు కూడా లేకపోలేదు. ఆల్రెడీ వినిపిస్తున్న ఇలాంటి గాసిప్స్ కి బలం చేకూర్చేలా ఈ రీల్ ఉందన్నది నెట్టింట్లో ఊపందుకున్న మాట. సామ్ నుంచి విడిపోయాక, చైతూ రిలేషన్‌షిప్స్ గురించి రకరకాల వినిపించాయి. చైతన్య వాటి గురించి ఎప్పుడూ స్పందించలేదు. అయితే, వేలంటైన్స్ దేకి రిలీజ్ అయిన ఈ రీల్ చూసిన వారు మాత్రం, తండేల్ ప్రమోషన్‌కి ఆ కాన్సెప్ట్ ని భలే వాడుకున్నారే అని ఆశ్చర్యం వ్యక్తం